సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశం

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎసి సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌పై క్రమశిక్షణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అగ్నిమాపక శాఖ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు అధికార నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు సంజయ్‌పై ఆరోపణలు ఉన్నాయి. ట్యాబ్‌ల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారని, అగ్ని మొబైల్ యాప్‌ను జేబు సంస్థకు కట్టబెట్టారని అభియోగాలు నమోదయ్యాయి. నిబంధనల ఉల్లంఘన, క్రమశిక్షణరాహిత్యంపై వివరణ ఇవ్వాలని డిసిప్లినరీ ప్రోసీడింగ్స్ జారీ చేస్తూ సిఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. అభియోగాలపై నెలలోపు వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంజయ్ అధికార దుర్వినియోగంపై విచారణ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాజకీయ ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించింది.

సమస్యలకు కేరాఫ్‌గా హైదరాబాద్

- ఏడాదిలోనే పరిస్థితి మారింది
- పట్నం వాసులకు అండగా ఉందాం • హైదరాబాద్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలకు కెటిఆర్ దిశానిర్దేశం
- తలసాని నివాసంలో సమావేశం

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రానికి గుండెకాయ అయిన హైదరాబాద్ ఏడాది కాలంగా సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కెసిఆర్ సారథ్యంలో హైదరాబాద్ సంతోషానికి చిరునామాగా ఉంటే.. నేడు రేవంత్ సర్కార్ పాలనా వైఫల్యంతో సవాలక్ష కష్టాలకు కేరాఫ్‌గా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలతో కెటిఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ ప్రజలు ఏడాది కాలంగా నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య ఇబ్బందులను, తాగునీటితో పాటు ఇతర సమస్యలను ఎంఎల్‌ఎలు కెటిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎండాకాలం రాకముందే అనేక ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్లు దర్శనమిస్తున్న సంగతిని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సమస్యల పరిష్కారం, నగర ప్రజలకు కలిగించాల్సిన భరోసాపై ఎంఎల్‌ఎలకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు.

బిఆర్ఎస్ పాలన హైదరాబాద్‌కు స్వర్ణయుగం

బిఆర్ఎస్ పాలన హైదరాబాద్ నగరానికి స్వర్ణయుగం అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. మెట్రో రైలు, సివరేజీ ప్రాజెక్టులు, ఐటీ వృద్ధి, ప్రపంచస్థాయి ప్రాజెక్టులు నగర రూపురేఖల్ని మార్చి దేశానికే గర్వకారణంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. ముఖ్యమంత్రిగా కెసిఆర్ అమలు చేసిన సమగ్రమైన ప్రణాళికలతో హైదరాబాద్‌లో శాంతిభద్రతలు చెక్కుచెదరకుండా ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వానికి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని కాపాడాలన్న సోయి కూడా లేకపోవడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికి వెళ్లినా కాంగ్రెస్ పాలనలో ఎదుర్కొంటున్న దురావస్థ గురించే హైదరాబాదీలు చెబుతున్నారని ఎంఎల్‌ఎలు కెటిఆర్‌కు వివరించారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఏడాది కాలంగా నగరంలోని పేదలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ హయంలో హైదరాబాద్ రూపురేఖల్ని సమూలంగా మార్చిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ గుర్తుచేశారు. కరోనా సమయంలో కూడా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లను హైదరాబాదులో వాసులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కొత్త రహదారుల నిర్మాణం, లింక్ రోడ్ల నిర్మాణంతో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందుల్ని తీర్చి హైదరాబాద్ వాసుల అభిమానాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం సంపాదించుకుందని పేర్కొన్నారు.

నగర ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు

గత ఎన్నికల్లో కుల,మత, ప్రాంతాలకు అతీతంగా హైదరాబాదీలంతా పదేళ్ల అభివృద్ధికి పట్టం కట్టి బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలను భారీ మెజారిటీలతో గెలిపించారని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి కష్టాలను తీర్చడమే ప్రథమ కర్తవ్యంగా పనిచేయాలని ఎంఎల్‌లు, ఎంఎల్‌సిలకు సూచించారు. తెలంగాణ గ్రోత్ ఇంజన్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత బిఆర్ఎస్‌పైనే ఉందని ఎంఎల్‌లు, ఎంఎల్‌సిలకు కెటిఆర్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు ఇవ్వాలని, లేకపోతే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణకు వెన్నుముక అయిన హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కారుకు నగర ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కెటిఆర్ హెచ్చరించారు.

'జై సంవిధాన్ బచావో' ర్యాలీకి డిప్యూటీ సిఎం, రాష్ట్ర మంత్రులు

మనతెలంగాణ/హైదరాబాద్ : జై బాపు, జై భీం, 'జై సంవిధాన్ బచావో' ర్యాలీకి రాష్ట్రం నుంచి మంత్రులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా 10 మంది మంత్రులు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, గిడుగు రుద్రరాజులు మంగళవారం కర్ణాటక రాష్ట్రం బెలగావికి వెళ్లారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన రాజీనామాకు డిమాండ్ చేస్తూ గత నెల 27వ తేదీన బెల్గాంలో నిర్వహించాల్సిన జై బాపు, జైభీం, జై సంవిధాన్ ర్యాలీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మిక మృతితో వాయిదా పడింది. ఈ ర్యాలీని ఈ నెల 21వ తేదీన నిర్వహించాలని ఏఐసిసి నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఆ ర్యాలీలో పాల్గొనేందుకు మంత్రులంతా హాజరయ్యారు. అనంతరం అక్కడ జరిగిన ర్యాలీలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజ నర్సింహ, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు

మన తెలంగాణ/హైదరాబాద్ : జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఇసి చేర్చింది. అలాగే పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వు చేసింది. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేంద్ర ఎన్నికల కమిషన్ లేఖ రాసింది. సార్వత్రిక ఎన్నికల్లో 100 స్ట్రైక్‌రేట్‌తో విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సృష్టించిన విషయం విదితమే. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో తమ పార్టీ గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి గాజు గ్లాసు గుర్తును రిజర్వు చేసుకుందని జనసేన 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

బంజారా హిల్స్ బ్రాంచ్:
నెం.8-2-403/4, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం. 4, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఫోన్: 040-23354941/233508006, ఇ-మెయిల్: BHillsCP.Telangana@bankofindia.co.in

(రూల్-8 (1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా**, వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు తేది: **04.12.2023**తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం **రుణగ్రహీత: శ్రీ** కారెడ్డి నాగిరెడ్డి వారిని **గృహ రుణ ఖాతా నెం.863975110000208** ప్రకారం నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.66,78,499.34 + 30.10.2023** నుండి సాలుకు **8.80%** వంతున చార్జి చేయని వడ్డీ + నెలవారి వాయిదాల ప్రకారం గృహ రుణములో నెలకు **2.00%** అపరాధ వడ్డీ ఖర్చులు, వ్యయాలు + చార్జీలు మొలగు వాటితో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింద తెలిపిన ఆస్తిని తేది: **16 జనవరి, 2025**న లాంఛనప్రాయంగా/ నిర్మాణాత్మకంగా **స్వాధీనము** చేసుకున్నారు.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి **గృహ రుణ ఖాతా నెం.863975110000208** ప్రకారం **రూ.66,78,499.34 + 30.10.2023** నుండి సాలుకు **8.80%** వంతున చార్జి చేయని వడ్డీ **2.00%** అపరాధ వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరణ

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్ట్రేషన్, రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి మండలం, కొండకల్ గ్రామం & గ్రామ పంచాయతి వద్ద గల సర్వే నెం.లు 65/P, 66, 67, 68, 69/P, 70, 71/P, 72, 74/P, 466, 467, 468, 469, 470/P, 471, 472/P, 474/P & 475/P లో ఆరేసి రూఫ్‌తో 600 చ.గ.లు లేదా 501.66 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం ఫ్లాట్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1254 చ.అ.లు మరియు మొదటి అంతస్తులో 505 చ.అ.లు, మొత్తం బిల్టప్ ఏరియా 1759 చ.అ.లు కలిగి ఉండి బ్లాక్ నెం.43లో ఫ్లాట్ నెం.12లో నెం.8-13 గల విల్లా/గృహము యావత్తు. **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** బ్లాక్ నెం.43లో ఫ్లాట్ నెం.11, **దక్షిణం:** బ్లాక్ నెం.43లో ఫ్లాట్ నెం.13, **తూర్పు:** బ్లాక్ నెం.43లో ఫ్లాట్ నెం.15, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.

తేది: 16.01.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

HFS Hiranandani Financial Services

హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్నా టవర్స్, హీరనందని జంక్షన్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022) 25763623. CIN No.: U65999MH2017PTC291060

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధం-IV

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇకముందు "HFS" గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత (లు)/ హామీదారు(లు)లను నోటీసు సందు తెలియజేయబడిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే HFS వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

క్ర. సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా	తనఖా పెట్టిన ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీసు & రావలసిన బకాయి మొత్తం	స్వాధీనత తేది
1.	కన్జుమర్ ఐడి 25025 క్రింద రుణ మంజూరు రుణ ఖాతా నెం.: 43750661010071 55 & 43750661010213 94 1. అమరేందర్ రెడ్డి కిరణం మరియు జనరల్ స్టోర్ (రుణగ్రహీత) 2. అమరేందర్ రెడ్డి గణపురం (సహ-రుణగ్రహీత) 3. గణపురం శిల్పి (సహ-రుణగ్రహీత) చిరునామ: క్ర.సం. 1, 2, మరియు 3 కోసం ఇం.నం.2-38, శ్రీ రాడ్ నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ, (భారతదేశం)- 501504.	రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట, రంగారెడ్డిజిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, (గతంలో బడంగ్‌పేట నగర పంచాయతి) క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం) మామిడిపల్లి గ్రామం వద్ద 532 చ.అ.ల. ఆర్సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగి 64.20 చ.మీ.లకు సమానమైన 76.8 చ.గ.ల విస్తీర్ణం నివాసిత స్వతంత్ర ఇం.నం. 10-13 (కొత్త పాత నం. 10-12/1, (పాత) (పిటిఐఎన్ నం. 1177013456) యొక్క యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పి. కృష్ణ ఇల్లు, **దక్షిణం:** 7'-00" వీధి, **తూర్పు:** 10' అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** 3' అ॥ వెడల్పు రోడ్డు. భూమిపై కిరిగి ఉన్న అన్నిటితో కలిపి లేదా భూమిపై శాశ్వతముగా కలిగి ఉన్న వాటితో ప్రస్తుత మరియు భవిష్యత్ కట్టడాలు.	తేది: 14.11.2024 రూ. 20,00,133/- (రూపాయలు ఇరవై లక్షల నూట ముప్పై మూడు మాత్రమే)	18.01.2025

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ, తేది: 22.01.2025 సం/- హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: TC నెం. 14/2074-7, ముత్తూట్ సెంటర్ పట్టెల్ రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పొరేట్ ఆఫీస్: 12/ఎ 01, 13వ అంతస్తు, పరిని క్రిసెంజో, ప్లాట్ నెం. సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (తట్టి), ముంబయి-400 051. ఇ-మెయిల్ ఐడి : authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకందారైన **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ("MHFCL") వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు జారీ చేసిన సంబంధిత నోటీసు తేది నుండి 60 రోజులలోగా బకాయి వరకు అయిన వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతో కలుపుకొని పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లించుట ద్వారా కంపెనీకి వారి రుణ బాధ్యతను పూర్తిగా విడిపించుకోగలరని కోరడమైనది మరియు మీకు ప్రత్యామ్నాయ సేవలుగా నోటీసును దిగువ విధమాగా ప్రచురించడమైనది. సదరు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) ద్వారా MHFCL కు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి తనఖా పెట్టుట ద్వారా రుణ బకాయిలు తిరిగి చెల్లింపుల కొరకు సెక్యూరిటీగా ఉంచినారు.

క్ర. సం.	రుణగ్రహీత/లు ల పేరు & LAN	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	మొత్తం రావలసిన బకాయిలు (రూ.) వర్తించు భవిష్య వడ్డీ
1	రుణ ఖాతా నెంబర్ MHFLPROHYD000005004227 1. శివ శంకర్ చింతాకుల, 2. భావ్యశ్రీ చింతాకుల	29 డిసెంబర్ 2024	16 జనవరి-2025	తేది: 07 జనవరి, 2025 నాటికి రూ. 10,90,730.35 (రూపాయలు పది లక్షల తొంభై వేల ఏడు వందల ముప్పై మరియు పైసలు ముప్పై ఐదు మాత్రమే)
	సెక్యూర్డ్(లు)/స్థిరాస్తి(లు) ల వివరణ: రిజిస్ట్రేషన్ ఉప జిల్లా ఇబ్రహీంపట్నం, పోచారం గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, పోచారం గ్రామం వద్ద పాత ఇ.నెం. 1-102, కొత్త ఇం.నెం. 2-31/ఎలో మొత్తం 185 చ.గ.లు లేదా తత్సమానమైన 154.67 చ.మీ.ల విస్తీర్ణములో 963 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి, 1250 చ.అ.ల కట్టుబడి ప్రదేశములో నిర్మించిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పబ్లిక్ రోడ్డు, దక్షిణం: 3' వెడల్పు లేన్ & శ్రీమతి సిహెచ్. కవిత గృహము, పడమర: డి.దంతిరెడ్డి గృహము & పి. సుధాకర్ రెడ్డి భాళీ ప్రదేశము, ఉత్తరం: ఎ. లక్ష్మణ్ జి. గృహము.			
2	రుణ ఖాతా నెంబర్ MHFLRESKUK000005013358 1. మనుకొండ నళిని, 2. కేతల సతీష్ అలియాస్ బి.సతీష్	29 డిసెంబర్ 2024	16 జనవరి-2025	తేది:07 జనవరి, 2025 నాటికి రూ. 36,36,205.00 (రూపాయలు ముప్పై ఆరు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల ఐదు మాత్రమే)
	సెక్యూర్డ్(లు)/స్థిరాస్తి(లు) ల వివరణ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి క్రింద హాయత్‌నగర్ సర్కిల్-3, ఉప్పల్ మండలం, నాగోల్ గ్రామం, జైపురి కాలనీ వద్ద 60 చ.గ.లు లేదా 50.16 చ.మీ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 286లో ఇ.నెం. 2-6-759 (పిటిఐఎన్ నెం. 1030202379) 300 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్ కలిగిన భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి గృహము, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి గృహము, పడమర: పొరుగువారి గృహము.			

సదరు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) MHFCLకు పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందో, MHFCL వారు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకునెదరు మరియు రుణగ్రహీతల బాధ్యత, నష్టపూలీ మరియు పర్యావసానముగా చట్టములోని కంపెనీకి లభించు విధముగా సదరు ఇతర చర్యలను తీసుకునెదరు.
MHFCL వారి ముందుస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ అస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీ చేయుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (13) యొక్క నిబంధనల క్రింద సదరు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు), నిషేధించడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 22 జనవరి, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ADITYA BIRLA CAPITAL

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
బ్రాంచ్ కార్యాలయం: జి-కార్డ్, టెక్ పార్క్, 8వ అంతస్తు, కాసర్ వడవలి, గౌండ్ బండర్ రోడ్, థానె, మహారాష్ట్ర - 400061.

డిమాండ్ నోటీసు (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్-2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయ సర్వీస్.
దిగువ రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా అదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ABHFL) నుండి వారు వినియోగించుకున్న రుణ సదుపాయాన్ని తిరిగి చెల్లించడములో వారు విఫలమైనందున వారి రుణ ఖాతాలు ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం కంపెనీ పుస్తకాలలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడింది. ఆ తరువాత ABHFL వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతల యొక్క చిరునామా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు జారీ చేసి, డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా రావలసిన బకాయి మొత్తం, పైన తెలిపిన మొత్తంపై ఒప్పంద రేటు వంతు తదుపరి వడ్డీ మరియు అనుషంగిక వ్యయములు, ఖర్చులు, చార్జీలు మొ॥గు వాటిని చెల్లించమని రుణగ్రహీతను కోరడమైనది. అయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ పత్రిక ప్రచురణ ద్వారా కూడా డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత మరియు హామీదారు/ సహ-హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు	ఈ తేదీ నాటికి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	1. దూదిపాల జానకి రెడ్డి, ఫ్లాట్ నం. 202, 2వ అంతస్తు, విల్లారి హైట్స్, ఫ్లాట్ నెం.లు 228/ఎ, తూర్పు భాగం, 229, సర్వే నం. 201, ఎంఐజి ఫేజ్-IV, వనస్థలిపురం, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, వార్డ్ నం. 6, బ్లాక్ నెం. 4, సాహెబానగర్ కలాన్ గ్రామం, ఎల్‌బి నగర్, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, వనస్థలిపురం, ఎస్.ఓ. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500070. 2. దూదిపాల హేమలత, ఫ్లాట్ నం. 202, 2వ అంతస్తు, విల్లారి హైట్స్, ఫ్లాట్ నెం. 228/ఎ, తూర్పు భాగం, 229, సర్వే నం. 201, ఎంఐజి, ఫేజ్-IV, వనస్థలిపురం, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, వార్డ్ నం. 6, బ్లాక్ నెం. 4, సాహెబానగర్ కలాన్ గ్రామం, ఎల్‌బి నగర్, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, వనస్థలిపురం ఎస్.ఓ. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500070. 3. దూదిపాల జానకి రెడ్డి, 8-7-91/86/24, కార్తికేయ కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, పద్మావతి నగర్, హస్తినాపురం సౌత్, సరూర్ నగర్, రంగారెడ్డ